॥ " సుందరకాండ పఠనం " - శ్రీ అన్నమయ్య సంకీర్తన ॥ 12.04.2021 ॥

01. పల్లవి : ఇతఁడే పరబ్రహ్మ మిదియే రామకథ ।
శతకోటి విస్తరము సర్వ పుణ్య ఫలము ॥ ॥ ఇతఁడే ॥

02. చరణం : ధరలో రాముఁడు పుట్టె ధరణిజఁ బెండ్లాడె ।
అరణ్య వాసులకెల్ల నభయమిచ్చె ।
సారిది ముక్కుఁజెవులు చుప్పనాతని గోసె ।
ఖరదూషణులను ఖండించి వేసె ॥ ॥ ఇతఁడే ॥

03. చరణం : కినిసి వాలిఁ జంపి కిష్కింధ సుగ్రీవు కిచ్చె ।
వనధి బంధించి దాఁటె వానరులతో ।
కనలి రావణ కుంభ కర్ణాదులను జంపి ।
వనతఁజోకొని మళ్ళి వచ్చె నయోధ్యకును ॥ ॥ ఇతఁడే ॥

04. చరణం : సౌమిత్రియు భరతుఁడు శత్రుఘ్నుడుఁ గొలువఁగ ।
భూమి యేలె కుశలవ పుత్రులఁ గాంచె ।
శ్రీమంతుఁడై నిలచె శ్రీ వేంకటాద్రి మీఁద
కామించి విభీషణ లంకకుఁ బట్టము గట్టె ॥ ॥ ఇతఁడే ॥

\- - -